ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 3-09-2025 పేజీలు : 10



## కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా..

- కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం
- గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు బాబు మోడీతో కలిసి రేవంత్ కుట్ర
- బీడు భూములను సస్య శ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే..
- రైతులకు సకాలంలో యూరియా అందించాలి
- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి): కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలుచేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ములుగు పోస్ట్ ఆఫీస్ నుండి ర్యాలీగా వెళ్ళి 163వ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు మోడీతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకుతరలించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టే కుతంత్రం చేస్తుందన్నారు.

మిగతా 5లో...

## నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు

# అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పలు అంశాల పైన వైద్య అధికారులతో మంత్రి సమీక్ష, వసతుల కల్పన కి కృషి
- రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి) : నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మంగళవారం సీటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, జనగామ జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారులతో ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులతో పాటు నిర్వహణ లపై చర్చించారు. పీహెచ్సి ల , సీహెచ్సీ , సిఎంఎస్ ల పనితీరుపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.మెడికల్ కాలేజ్ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న హాస్టల్ ల నిర్మాణ పనులపై, సీజనల్ వ్యాధుల కట్టడి పై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా కృషి చేయాలనీ మంత్రి జిల్లా అధికారులను ఆదేశించారు.

మిగతా 5లో...

## తెలంగాణలో ఇంటింటికి జనసేన

మిగతా 7లో...

- అవినీతి లేని సమాజమే లక్ష్యంగా అడుగులు-స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నాహాలు
- పాలకుర్తి బిసీ హాస్టల్ లో ఘనంగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



## కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత

చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 2:కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికిచేరుకోవాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు.మండల ఒద్దలోని ఆదర్శ పాఠశాల, వసతి గృహాన్ని మంగళవారం



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను వసతి గృహాన్ని పరిశీలిస్తూ విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు తమ సమస్యల లో భాగంగా పాఠశాల గ్రౌండ్ లో వర్షపు నీరు నిలుస్తున్నదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వేడినీళ్ల కొరకు గీజర్ దోబి ఘాట్ వసతులను కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. సంబంధిత అధికారి ఏ ఈ జీవన్ కుమార్ కు వెంటనే ఎమ్మెల్యే ఫోన్ చేసి అవసరమైన పనుల ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని వసతి గృహాల్లో ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని మేస్త్రార్జిలతో పాటు కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి

వెంకటాపురం,సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ..వైఎస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద,బడుగు,బలహీన వర్గాల్లో అనేక మార్పులు తీసుకొచ్చాయని అన్నారు.జల యజ్ఞం పేరుతో ప్రాజెక్టులు,ముఖ్యంగా రైతులకు ఉచిత కరెంటు,గుండె జబ్బులతో ఆర్థికంగా నలిగిపోతున్న రోగుల కోసం ఆరోగ్యశ్రీ పథకం వంటి సంచలనాత్మక పథకాలను ప్రవేశపెట్టి తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయిన మహా నాయకుడని కొనియాడారు.ఆయన తుది శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పరితపించారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఆ మహనీయుని ఆశయాల బాటలో పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యువ నాయకులు బాలసాని వేణుబాబు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,రైతు సంఘం జిల్లా నాయకులు జల్లిగంపల కళాధర్ రావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాధనపల్లి శ్రీను,సీనియర్ నాయకులు మద్దుకూరి ప్రసాద్,రంగయ్య నాయుడు,కారం వీర్రాజు,దర్రా రవి,ఇప్పని సమ్మయ్య, చిట్యాల సాగర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

పరకాల, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):పరకాల పట్టణంలోని శక్తి స్థల్ వద్ద వినాయక నవరాత్రుల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు వేముల సదారాణి ఆంజనేయులు



నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, పరకాల నియోజకవర్గ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ చేసి వినాయకుడి ఆశీస్సులు అందుకున్నారు ఈ.కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత వైభవోపేతంగా మార్చారు.

# రైతులకు యూరియా వెంటనే అందించాలి

- ప్రధాన మార్గంపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో - కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం మానుకోవాలి
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు



వెంకటాపురం,సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై బైఠాయించి గంటల తరబడి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా గంప రాంబాబు గారు మాట్లాడుతూ..కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రోడ్లమీద నిలబెడుతుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లే పాత రోజులు తీసుకొస్తానని ఎన్నికల ముందు చెప్పిన మాట వాస్తవమైందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ రైతులు ఎరువుల దుకాణాల ముందు లైన్ లో నిలబడి యూరియా బస్తాల కొరకు వేచి ఉన్న దాఖలాలు లేవని అన్నారు.ముందుచూపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత యూరియా బస్తాల కొరకు తెలంగాణ రాష్ట్రం అంతట ప్రైవేటు ఎరువుల దుకాణాలు,ప్రభుత్వ అనుసంధానమైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల ముందు రైతులు యూరియా బస్తాల కొరకు తెల్లవారుజామున మూడు గంటలకే వెళ్లి చెప్పులను లైన్లో పెట్టి తిండి తిప్పలేకుండా పొద్దంతా ఎండలో నిలబడి ఉంటే తప్ప యూరియా బస్తా దొరికే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ సీజన్ కు మూడు నెలల ముందే కావలసినన్ని యూరియా బస్తాలు రైతుల కొరకు నిల్వ ఉంచేదని తెలిపారు.గత ప్రభుత్వంలో నిబంధనలు లేకుండా బస్తాలంటే అన్ని బస్తాలు రైతులకు అందించిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిలా మారినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి తెలంగాణ రాష్ట్రమంతట కాళేశ్వరం నీళ్లతో మంచినీటి సౌకర్యం,వ్యవసాయ భూములకు మూడు పంటలకు సాగునీటి సౌకర్యం కల్పించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందని అన్నారు.కాళేశ్వరం మొత్తం మీద ప్రాజెక్టు ఒక మూడు పిల్లర్లు చిన్నగా కొంచెం కుంగిపోవడంతో అదేదో అక్కడ పెద్దగా ఏదో జరిగిపోతుంది, కూలిపోతుందని రాద్దాంతం చేస్తుంది.కూలిపోయే ప్రాజెక్టు అయితే గత సంవత్సరం,ఈ సంవత్సరం 10 లక్షల క్యూసెక్కుల నీరు వరదలను తట్టుకొని నిలబడి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సాగునీటి తాగునీటి కష్టాలను ఎలా తీర్చుతుందని అన్నారు.ఇకనైనా మాజీ ముఖ్యమంత్రిని బదనం చేయడం మానుకోవాలని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు నింపకుండా వృధాగా లక్షల క్యూసెక్కుల నీరుని ఏపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో కుమ్మక్కై దిగువన ఉన్నటువంటి రాష్ట్రానికి నీటిని విడుదల చేస్తున్నారని విమర్శించారు.ఇటువంటి విషయాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ తర్వాత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్పి గద్దె దించే రోజులు ముందున్నాయని హెచ్చరించారు.గంటల తరబడి ప్రధాన రహదారిపై ధర్నాకు చేయడంతో ఇరువైపులా వాహనాలుభారీగానిలిచిపోయాయివాహనదారులు,ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ,మలిదశ ఉద్యమ నాయకులు చిడెం రవికుమార్,పార్టీ అధికార ప్రతినిధి దర్ర దామోదర్,మాజీ సర్పంచులు పూనెం శ్రీదేవి,పూజారి ఆదిలక్ష్మి,తురసనూరిబాబు,మాజీఎంపీటీసీ సాంబశివరావు,యువ నాయకులుచెరుకూరిసతీష్,గద్దంవివేక్,బట్టనాగేంద్రబాబు,రామెల్ల మోహన్ రావు,బేగా సాంబశివరావు,గుండారపు పోతురాజు,తోట ప్రశాంత్,సతీష్,మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్టిబాబు,కొప్పుల వినోద్,యూత్ అధ్యక్షులు నాని,నామణ సాయి,తుమ్మ రామకృష్ణ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యాలతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక చేయూత

- మానవత్వం చాటుకున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



వెంకటాపురం,సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) : అనారోగ్యాలతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు.ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామానికి చెందిన ఇరువురు కాసుల ఉదయ ఊపిరితిత్తుల వ్యాధితో,పెద్దల లక్ష్మయ్య లివర్ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతూ,ఉండటానికి సరైన ఇండ్లులేక ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,మండల కార్యదర్శి బట్ట నాగేందర్ లు మంగళవారం బాధితుల కుటుంబాలను పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.6500,50 కేజీల బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోలం సుధాకర్,మాసాని మంగమ్మ,కొక్కురి పుల్లమ్మ,మడకం నాగమ్మ,కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సోలం సతీష్,బంద రాములు,పొనగంటి కృష్ణారావు,పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు,ఎక్కిపోయిన సాయికిరణ్,దర్రాజు గురుమూర్తి,మంచెర్ల నరేష్,బట్ట పురుషోత్తం,బంద శ్రీకాంత్,కొప్పుల ప్రసాద్,కుంట సందీప్,కుంట సంపత్,బట్ట రాంబాబు,కుంట నరసింహారావు, సోలం నాగేశ్వరరావు,మాసాని నాగేశ్వరరావు,కొక్కురి కిషోర్, మంచెర్ల వెంకటేశ్వరరావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని దాతలను అభినందించారు.

# రైతులకు యూరియా అందేది ఎప్పుడు

**- ప్రధాన మార్గంపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో - కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం మానుకోవాలి**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు**



**వెంకటాపురం,సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి)** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై బైఠాయించి గంటల తరబడి రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా గంప రాంబాబు గారు మాట్లాడుతూ..కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రోడ్లమీద నిలబెడుతుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లే పాత రోజులు తీసుకొస్తానని ఎన్నికల ముందు చెప్పిన మాట వాస్తవమైందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ రైతులు ఎరువుల దుకాణాల ముందు లైన్ లో నిలబడి యూరియా బస్తాల కొరకు వేచి ఉన్న దాఖలాలు లేవని అన్నారు. ముందుచూపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత యూరియా బస్తాల కొరకు తెలంగాణ రాష్ట్రం అంతట ప్రైవేటు ఎరువుల దుకాణాలు,ప్రభుత్వ అనుసంధానమైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల ముందు రైతులు యూరియా బస్తాల కొరకు తెల్లవారుజామున మూడు గంటలకే వెళ్లి చెప్పులను లైన్లో పెట్టి తిండి తిప్పలేకుండా పొద్దంతా ఎండలో నిలబడి ఉంటే తప్ప యూరియా బస్తా దొరికే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ సీజన్ కు మూడు నెలల ముందే కావలసినన్ని యూరియా బస్తాలు రైతుల కొరకు నిల్వ ఉంచేదని తెలిపారు. గత ప్రభుత్వంలో నిబంధనలు లేకుండా బస్తాలంటే అన్ని బస్తాలు రైతులకు అందించిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిలా మారినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి తెలంగాణ రాష్ట్రమంతట కాళేశ్వరం నీళ్లతో మంచినీటి సౌకర్యం,వ్యవసాయ భూములకు మూడు పంటలకు సాగునీటి సౌకర్యం కల్పించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కాళేశ్వరం మొత్తం మీద ప్రాజెక్ట్ ఒక మూడు పిల్లర్లు చిన్నగా కొంచెం కుంగిపోవడంతో అదేదో అక్కడ పెద్దగా ఏదో జరిగిపోతుంది, కూలిపోతుందని రాద్ధాంతం చేస్తుంది. కూలిపోయే ప్రాజెక్టు అయితే గత సంవత్సరం,ఈ సంవత్సరం 10 లక్షల క్యూసెక్కుల నీరు వరదలను తట్టుకొని నిలబడి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సాగునీటి తాగునీటి కష్టాలను ఎలా తీర్చుతుందని అన్నారు. ఇకనైనా మాజీ ముఖ్యమంత్రిని బదనం చేయడం మానుకోవాలని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు నింపకుండా వృధాగా లక్షల క్యూసెక్కుల నీరుని ఏపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో కుమ్మక్కై దిగువన ఉన్నటువంటి రాష్ట్రానికి నీటిని విడుదల చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి విషయాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ తర్వాత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్పి గద్దె దించే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. గంటల తరబడి ప్రధాన రహదారిపై ధర్నాకు చేయడంతో ఇరువైపులా వాహనాలుభారీగానిలిచిపోయాయివాహనదారులు,ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ,మలిదశ ఉద్యమ నాయకులు చిడెం రవికుమార్,పార్టీ అధికార ప్రతినిధి దర్ర దామోదర్,మాజీ సర్పంచులు పూనెం శ్రీదేవి,పూజారి ఆదిలక్ష్మి,తురసనూరిబాబు,మాజీఎంపీటీసీ సాంబశివరావు,యువ నాయకులుచెరుకూరిసతీష్,గడ్డంవివేక్,బ్ర నాగేంద్రబాబు,రామెల్ల మోహన్ రావు,బేగా సాంబశివరావు,గుండారపు పోతురాజు,తోట ప్రశాంత్,సతీష్,మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్టిబాబు,కొప్పుల వినోద్,యూత్ అధ్యక్షులు నాని,నామణ సాయి,తుమ్మ రామకృష్ణ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం**

**సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్....**



**టేకుమట్ల సెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలో మంగళవారం రైతులు యూరియాకోసం గంటల తరబడి లైన్లో నిలబడిన పూర్తిస్థాయిలో రైతులకు సరిపడా దొరకలేదు ఒక లారీ లోడ్ రావడానికి వారంరోజులు పట్టింది వచ్చిన లారీ యూరియా రైతులకు ఏమాత్రం సరిపోలేదు ఒకటి రెండు బస్తాలతో సరిపెట్టుకున్న దొరకని రైతులు నిరాశతో వెనుతిరిగిపోయారు. ఒక్క రైతుకు 10 నుండి 20 బస్తాల యూరియా అవసరం ఉంటుందని.రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయిలో యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. వర్షాకాల సీజన్లో రైతుల పంటలు ఎర్రబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ సరిపడా యూరియా అందించడంలో జిల్లా ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి తక్షణమే రైతులకు యూరియా అందించాలని,రైతులను ఇబ్బంది చేస్తే రానున్న రోజుల్లో ఉద్యమాలు తప్పవని హెచ్చరిస్తున్నాం. వారివెంట ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామచంద్ర మాదిగ, ఆకునూరి జగన్ రైతులు పాల్గొన్నారు.

## మరణం లేని మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి



**టేకుమట్ల సెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ మహనీయుని సేవలు చిరస్మరణీయం పేదల తలరాతలను మార్చిన స్ఫూర్తి ప్రదాత వైఎస్సార్ ఏ నాయకుడు చేయలేని సంక్షేమ పథకాలను పేదల కోసం ఆరోగ్యశ్రీ 108 104 పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మరణం లేని మహనీయుడు ప్రజా సేవలోనే తుది శ్వాస విడిచిన అమరవీరుడు ఆ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని సతీష్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట గట్టయ్య పెరుమాండ్ల క్రాంతిగౌడ్,కుర్ర మల్లయ్య,వైనాల యశ్వంత్,కొలుగూరు అనిల్,అల్లం ఓదెలు రమేష్,కుమార్,క్రిష్టారావు,నవీన్, లసుమయ్య,తదితరులు పాలుగొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు



**(ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 02):** గత నెల ఆగష్టు 23 నుండి ఈ నెల 1 వరకు పోలీసు శిక్షణ కళాశాల మామునూరు ఆవరణలో 4 వ తెలంగాణ ఎయిర్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు 7 శిక్షణ కళాశాల మామునూరు ఆవరణలో వాలీబాల్,టాగ్ ఆఫ్ వార్, ఆటలలో మండలకేంద్రంలోని జెడ్పి హై స్కూల్ నుండి 12 మంది ఎన్.సి .సి క్యాడేట్స్ పాల్గొని 100 మీటర్ల పరుగు పందెంలో మేరుగు సంజయ్ మొదటి స్థానము పొంది గోల్డ్ మెడల్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ పాల్ రెడ్డి, ఎన్సిసి అధికారి జి. రాజయ్య లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థులుఇలాంటివిజయాలుఇంకాఎన్నోసాధించాలని,మంచిప్రవర్తన,పట్టుదల,నాయకత్వలక్షణాలనుపెంపొందించుకోవాలన్నారు. పాఠశాలకు మీ ఊరికి రాష్ట్రానికి , దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దేశానికి ఎలాంటి స్వార్థం లేకుండా సైనికుడు, రైతు,క్రీడాకారుడు మాత్రమే సేవా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమతి భాగ్యశ్రీ, ఏ.వీ. ఎల్ . కళ్యాణి,అనిల్ కుమార్, కుమారస్వామి.ప్రవీణ్, రాజు, లలిత,విజయ భాస్కర్, శ్రీకళ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన అవోపా



**పరకాల, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):** పరకాల అవోపా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పరకాల మండల స్థాయిలో ఎస్ ఎస్ సి, ఇంటర్ ,డిగ్రీ వివిధ కేటగిరీలలో అత్యధిక మార్కులు పొందినటువంటి 15 మంది విద్యార్థులకు, మండలంలోని ఐఐటి సాధించిన విద్యార్థికి గోల్డ్ మెడల్స్ బహూకరించి సత్కరించినారు. ఆర్యవైశ్య 15 మంది విద్యార్థులకు స్కాలర్షిప్లను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు ఎల్లంకి భిక్షపతి, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగబండి విద్యాసాగర్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకన్న, అవోపా సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం, విద్యార్థులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలకు భారీగా విరాళాలు అందజేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతిః** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఇంటి దగ్గర గ్రామాలలో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలను సందర్శించి భారిగా విరాళం అందించినటిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఎస్ ఆర్ ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి.మంగళవారంగణపతి నవరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని పలు గ్రామలలోస్థానిక నాయకులు, యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు గణపతి నవరాత్రి మండల్లను సందర్శించి భారీగా విరాళాలను అందించారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామంలో 10 గణపతి మండపాలుపెరికేడ్ గ్రామంలో 1 గణపతి మండపం సన్నూర్ గ్రామంలో 10 గణపతి మండపాలుబాలు నాయక్ తండా గ్రామంలో 8 గణపతి మండపాలుజయరాం తండాగ్రామంలో 6 వినాయక మండపాలను సందర్శించి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి ఒక్కో వినాయక మండపానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2016 /రూపాయలు విరాళం అందజేశారు.ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు గబ్బేట యాకయ్య, ఐత కుమార్, సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని మధు, గారే నరేష్, ఐత జంపి, పిరని రాజు, ఎండీ యకూబ్, రమాకాంత్, గుండె రాకేష్,స్థానిక నాయకులు అయిన ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్సార్ 16వ వర్ధంతి



**రాయపర్తి సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతిః** వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పాలకులకు ఆదర్శం వైయస్సార్ .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత,మాజీ ముఖ్యమంత్రి,మహానేత స్వర్గీయ డా,,వైయస్ రాజశేఖర రెడ్డి ???? వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మహానేత చిత్రపటానికి, మండల పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించిన తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడుజాటోత్ హమ్య నాయక్.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య,టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు,మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్,మండల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహానేతను స్మరించుకుంటూ,నివాళు లర్పించి ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు మాట్లాడుతూమానవీయా దృక్పథంతో పేదల కోసం పనిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి,వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని,నేటి పాలకులకు వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని,మహానేత ఆశయాలు కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లెంగల యాదగిరి,తదితర లు పాల్గొన్నారు.

# కొత్తకొండ, మల్లారం గ్రామాల్లో బండి సంజయ్ సైకిల్ కానుక కార్యక్రమం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 2( ప్రజాజ్యోతి) :** కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మోడీ గిఫ్ట్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కొత్తకొండ, మల్లారం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల ఎంఈఓ సునీత రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణలో విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, “విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీలో ఎక్కువ సీట్లు పొందాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని మనసారా కోరుకుంటున్నాం అని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు సాధారణ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయి. మోడీ సేవలు ఆదర్శప్రాయమైనవి. అలాగే, బండి సంజయ్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తూ, ప్రతి ఒక్కరికీ చేరువ అవుతున్నారు” అని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు మోడీ కిట్ స్కూల్ బ్యాగులు అందజేస్తామని, ప్రస్తుతం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులకు రాబోయే మూడేళ్లలో సైకిళ్లు అందజేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. కష్టపడి చదివితేనే జీవితంలో సుఖం ఉంటుందని, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పైడిపల్లి పృథ్వీరాజ్, శక్తికేంద్ర ఇంచార్జిలు దొంగల వేణు, పెద్ది శివ, కాలేరు వికాస్, దొంగల రాన ప్రతాప్, బుజ్జపురి పృథ్వీరాజ్, మహిళా నాయకురాలు అంబిర్ కవిత, సిద్ధమల్ల రమేష్, కంకల సదానందం, పునపర్తి రమేష్, పయ్యావుల రాజు, రెడ్డి సమ్మయ్య, సాయి వంశీ, మరుపాక వివేక్, గుమోలాపురం మహేష్, కోల రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు, ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్లకు వాటర్ క్యాన్లను పంపిణీ

**బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టి పి సి సి మాజీ కార్యదర్శి సుధీర్ రెడ్డి**




**రాయపర్తి సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతిః** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండల ము లోని ఆశాల అందరికి మరియూ హెల్త్ సబ్ సెంటర్స్ కు 60 హై జెనిక్ వాటర్ క్యాన్స్ శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఇవ్వడం జరిగింది అని టిపిసిసి మాజి కార్యదర్శి , బిల్లా శివాని రెడ్డి స్మారక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తన కూతురు మారకర్థం జిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ ఏర్పాటుచేసి నిరుపేదలకు అర్నార్థులకు వికలాంగులకు బాధిత కుటుంబాలకు విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, నిరుపేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆ కుల సురేందర్ రావు,నయీమ్ పార్టీ నాయకులు కార్యకర్తలుడాక్టర్ జునీద్ ఖాన్, పీహెచ్ ఎన్ కమల సూపర్వైజర్లు స్వర్ణకుమారి, శోభ, భాగ్యలక్ష్మి, రవీందర్, రాజు నాయక్, మత్యాస్ రెడ్డి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లి ఎక్స్ రోడ్ వద్ద అంబర్ పొట్లాలతో వ్యక్తి అరెస్ట్




**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** భీమదేవరపల్లి ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి అంబర్ పొట్లాలు స్వాధీనపరిచారు. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఒక వ్యక్తి బ్యాగు పట్టుకుని అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అతన్ని ఆపి తనిఖీ చేశారు. బ్యాగును తనిఖీ చేయగా అందులో మొత్తం 15 ప్యాకెట్లు అంబర్ పొట్లాలు బయటపడ్డాయి. వీటి మార్కెట్ విలువ సుమారు 7,500గా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఆ వ్యక్తి వివరాలు అడగగా అతను తన పేరు రాయవేని మల్లయ్య (44), గ్రామం గుమ్లాపూర్, మండలం చొప్పదండి, జిల్లా కరీంనగర్ అని తెలిపాడు. వెంటనే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని, సీజ్ చేసిన అంబర్ పొట్లాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

# ఈవీఎం గోదాంను సందర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్




**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 ( ప్రజాజ్యోతి) :** జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్, మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా భద్రతా పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, అగ్ని నియంత్రణ సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేసి, పారదర్శకంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ పార్టీ బి. భాస్కర్, బి.ఆర్.ఎస్. పార్టీ ఆర్. రవి, బి.జె.పి ఏ. విజయ భాస్కర్, టిడిపి పార్టీ అజయ్, బి.ఎస్.పీ పార్టీ చంద్రశేఖర్, ఆర్.డి.ఓ గోపిరామ్, ఎన్నికల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోటిఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా

**- కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం**

**- గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు బాబు మోడీతో కలిసి రేవంత్ కుట్ర**

**- బీడు భూములను సస్య శ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే..**

**- రైతులకు సకాలంలో యూరియా అందించాలి**

**- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలుచేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ములుగు పోస్ట్ ఆఫీస్ నుండి ర్యాలీగా వెళ్ళి 163వ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు మోడీతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకుతరలించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టే కుతంత్రం చేస్తుందన్నారు.కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లేనని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయ అని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ఎల్ బిసి టన్నెల్ కుప్పకూలినప్పుడు, సుంకిసాలులో సైడ్ వాల్ కూలితే కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని గుర్తుచేశారు.పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్ళుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతుగా నిలుస్తున్న కేసీఆర్ ను, బిఆర్ఎస్ పార్టీని అణిచి వేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని కోరారు.అదేవిధంగా ములుగు జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు.ములుగు జిల్లాలో రైతులు ఇబ్బంది పడుతున్నా నియోజకవర్గ ఎమ్మెల్యే,మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని,దీనికి ప్రధాన కారణం వేసవిలో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి,పోరిక విజయరాం నాయక్,పోమా నాయక్,భూక్య మురళి, కోగిల మహేష్,ఆకుతోట చంద్రమౌళి,గొర్రె సమ్మయ్య, గరిగె రఘు,బైకాని సాగర్, గండి కుమార్,కవ్వంపల్లి బాబు,దాసరి రమేష్,మేర్గు సంతోష్,మసిపెద్ది సత్య నారాయణరావు,భూక్య అమర్ సింగ్,మాదం సాగర్, వాంకుడోత్ రాందాస్, దూడబోయిన శ్రీనివాస్, ఇర్ప విజయ, బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-పలు అంశాల పైన వైద్య అధికారులతో మంత్రి సమీక్ష, వసతుల కల్పన కి కృషి**

**-రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి) :** నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మంగళవారం సీటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, జనగామ జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారులతో ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులతో పాటు నిర్వహణ లపై చర్చించారు. పీహెచ్సి ల , సీహెచ్సీ , సిఎంఎస్ ల పనితీరుపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.మెడికల్ కాలేజ్ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న హాస్టల్ ల నిర్మాణ పనులపై, సీజనల్ వ్యాధుల కట్టడి పై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా కృషి చేయాలనీ మంత్రి జిల్లా అధికారులను ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం చేయకూడదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహా హెచ్చరించారు. ఈ సమీక్షలో స్థానిక ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి. డిఎంహెచ్వో మల్లికార్జున్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం , మెడికల్ కాలేజీ ప్రినిపాల్ నాగరాణి, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు

# మొక్కజొన్న సాగుపై సూచనలు



**వెంకటాపురం సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గతంలో రైతు సోదరులు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి చేసి ఇబ్బందులకు గురైన విషయమై భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన మంగళవారం ఏటూరునాగారం సహాయ వ్యవసాయ సంచాలకులు జే అవినాష్ వర్మ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు,ఆర్గనైజర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.విత్తన ఉత్పత్తి చేయదలచిన రైతు సోదరులు తప్పనిసరిగా ఆర్గనైజర్ నుండి కానీ,లేదా కంపెనీ ప్రతినిధి నుండి కానీ తను విత్తన ఉత్పత్తి చేయదలచుకున్న విత్తనానికి సంబంధించిన ఒప్పంద పత్రం అగ్రిమెంట్ చేసుకోవాలని తెలియజేశారు.ఆర్గనైజర్ కానీ కంపెనీ ప్రతినిధి కానీ రైతులతో అగ్రిమెంట్ చేసుకునే ముందు రైతులు పాటించవలసిన,పంట దిగుబడిలో వచ్చే వ్యత్యాసాలకు సంబంధించి పరిహార చెల్లింపులు వివరాలను అగ్రిమెంట్లో క్లుప్తంగా పొందుపరచాలని అన్నారు.రైతులు,ఆర్గనైజర్ లేదా కంపెనీ ప్రతినిధి మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఇన్పుట్స్ సమయానికి రైతులకు అందజేస్తూ అట్టి అందజేయబడిన ఇన్పుట్స్ని రైతులు వాడుకునే విధంగా గైడ్ చేస్తూ పంట దిగుబడి నాణ్యతతో కూడినదిగా వచ్చే విధంగా చూడాలని,అందుకు రైతు సోదరులు తప్పనిసరిగా ఆర్గనైజర్కు లేదా కంపెనీ ప్రతినిధికి సహకరించాలని సూచించారు.రైతులకు,ఆర్గనైజర్కు లేదా కంపెనీ ప్రతినిధికి పంట ఉత్పత్తి పెంచుట కొరకు జరిగే నగదు పెట్టుబడి సహాయాన్ని ఇద్దరు అంగీకారంతోనే ఆన్లైన్ ద్వారా చెల్లింపులు జరగాలని దానికి ఇద్దరి అంగీకారం ఉండాలని,దాని వివరాలు పుస్తక రూపంలో పొందుపరచుకోవాలని ఇద్దరు కి సూచించారు.ఇట్టి విత్తన ఉత్పత్తికి సంబంధించి సందేహాలు కానీ సమస్యలు కానీ ఉన్నట్లయితే దగ్గర్లోని వ్యవసాయశాఖ అధికారులకు తెలియజేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి నవీన్,వ్యవసాయ విస్తరణ అధికారులు జి.శ్యాంకుమార్, జాడి ప్రియాంక,సింజంటా కంపెనీ ఆర్గనైజర్ గుడవర్తి నరసింహా మూర్తి,హైటెక్ సీడ్స్ ఆర్గనైజర్ మన్యం సురేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# వరి,ప్రత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**టేకుమట్ల సెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రం లో బోర్నపల్లి,ఆశిరెడ్డిపల్లె గ్రామాలల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల బృందం రాజ్ కుమార్,ఓకు ప్రకాష్,మండల వ్యవసాయఅధికారి కళ్యాణి తో కలిసి"ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం"కార్యక్రమంలో భాగంగా సరఫరా చేసిన మినీ కిట్స్ డబ్ల్యూజిఎల్ – 962 వరి రకం సాగు చేస్తున్న నేరెళ్ల రామకృష్ణ గౌడ్ వరి పొలాన్ని అదేవిధంగా మిగతా వారి పొలాలను ప్రత్తి పంటలను పరిశీలించినారు.ఇందులో భాగంగా వరిలో ప్రస్తుతం కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించడం జరిగిందని అన్నారు.దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8కిలోలు లేదా కోరాజిన్ పిచికారి చేయాలని తెలిపారు. ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె పిచికారి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు రాహుల్,అరుణ్, భరత్ పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



సంగెం,సెప్టెంబర్02(ప్రజాజ్యోతి): దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాదవరెడ్డి మాట్లాడుతూ..వైఎస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద,బడుగు,బలహీన వర్గాల్లో అనేక మార్పులు తీసుకొచ్చాయని అన్నారు.జల యజ్ఞం పేరుతో ప్రాజెక్టులు,ముఖ్యంగా రైతులకు ఉచిత కరెంటు,గుండె జబ్బులతో ఆర్థికంగా నలిగిపోతున్న రోగుల కోసం ఆరోగ్యశ్రీ పథకం వంటి సంచలనాత్మక పథకాలను ప్రవేశపెట్టి తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయిన మహా నాయకుడని కొనియాడారు.ఆయన తుది శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పరితపించారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఆ మహనీయుని ఆశయాల బాటలో పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మండల సమన్వయ సభ్యులు కందకర్ల నరహరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చ నాగరాజు,ఆగపాటి రాజు సీనియర్ నాయకులు పులి సాంబయ్య,మైనారిటీ మండల అధ్యక్షులు పాషా,ఆగపాటి రామకృష్ణ,మేకల అనిల్ యాదవ్,నల్లతీగల రవి,కావటి రాజు,గోపతి రాజు,బొమ్మగాని సుధాకర్,దామెరుప్పుల సుధాకర్,దానం స్వామి,తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**- గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు మెమెంటోలు బహుకరణ**



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలోని హైస్కూల్,జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల,జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క పాఠశాల నుండి గెలుపొందిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ,, ద్వితీయ,తృతీయ స్థాయిలో మెమెంటోలతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ అంటే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో చెట్లను నాటుకోవాలని,ప్లాస్టిక్ ను వాడకూడదని అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం ములుగు లయన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమం చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లయన్ చుంచు రమేష్,లయన్ దొంతిరెడ్డి బలరాం రెడ్డి,లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ కొండి రవీందర్, లయన్ జగన్,లయన్ ఉదయ్ తోపాటు ఆయా పాఠశాలలఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ను కలిసిన జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం ఏటూరునాగారం ఐటిడిఏ కు చేరుకోగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా మర్యాద పూర్వకంగా కలిశారు.రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు హన్మకొండ నుండి ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయం వద్దకు చేరుకోగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఐటిడిఏ పిఓ అధికారులు మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య,కమిషన్ సభ్యులతో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా సమావేశమై పలు విషయాలు చర్చించారు.

# నల్లబెల్లి మండలంలో రహదారులు బురదమయం



నల్లబెల్లి సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి ): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డి పల్లె నుంచి మూడు చెక్కలపల్లె వైపు వెళ్లే మూడు కిలోమీటర్ల రహదారి వర్షాలతో బురదమయమైంది. ఇటీవల బీటీ రహదారి నిర్మాణంలో భాగంగా రహదారి ఇరువైపులా మొరం వేసినప్పటికీ, వరుస వర్షాల కారణంగా రహదారి దయనీయ స్థితికి చేరింది. ఫలితంగా వాహనాలు నడపడం కష్టమవుతోంది. నడవడంకూడా ఇబ్బందిగా మారింది.గ్రామస్తులు వెంటనే బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# రేషన్ కార్డులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్.**



చెన్నారావుపేట సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి): నూతన రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను మంగళ వారం మండలంలోని లింగాపురం గ్రామంలో రేషన్ కార్డు లబ్దిదారులకు అందించారు.. ముత్యాల సాంబయ్య 30500,గోపతి స్వప్న 16500 లకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. లింగాపురం గ్రామంలో నూతనంగా 65 రేషన్ కార్డులు మంజూరు చేసారని ఈ రోజు పంపిణీ సందర్భంగా మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ అన్నారు.ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి రుణపడి ఉంటామని ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందని మాయ మాటలు చెప్పి మోసం చేసిందని ఆయన అన్నారు.కొత్త రేషన్ కార్డులు జారీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎంతో మంది అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు రావడంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.65 కార్డులకు కుటుంబ సభ్యులను కొత్తగా యాడ్ చేసి మంజూరి ఇచ్చారని ఆయన అన్నారు.. అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,బొడ్డుపెల్లి రవి, అమిరెడ్డి జయకుమార్,బొంత రాజు,ఒరంగంటి కమలాకర్,నరిగె శ్రీనివాస్,గొట్టె శివకుమార్,చేలగోల దూడయ్య,రాజు,గొట్టె ఐలయ్య,పోతు శ్రీనివాస్,మూగల రాజకుమార్,తలేబోయిన యాకయ్య,చిన్నాల రవి పంచాయతీ కార్యదర్శి అనిత కారోబార్ లచ్చన్న తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# విద్య వ్యవస్థలో మండలం వెనుకంజ

**-విద్యను అందించడంలో విఫలం అయిన నాయకులు**

**-కలగానే మిగిలిన హాస్టల్ భవనాలు**

**- బీజేపీ మండల అధ్యక్షులు పూర్ణ చందర్**



మహాముత్తారం,సెప్టెంబర్ 2. ప్రజాజ్యోతి:బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ఆధ్వర్యంలో మంగళవారం మహాముత్తారం విద్య వ్యవస్థపై దొబ్బల్ పాడ్ మోడల్ స్కూల్ ఎదురుగా కాటారం మేడారం ప్రధాన రహదారిపై బీజేపీ పార్టీ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు పూర్ణ చందర్ మాట్లాడుతూ.. పది సంవత్సరాలు పార్టీ పరిపాలన చేసారు అందులో ఇక్కడ ఉన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బహుజన బిడ్డ అని చెప్పు బహుజన వాదం అని ఓట్ల కోసమే కానీ మహాముత్తారం మండలం బహుజన విద్యార్థుల కష్టాలు పట్టించుకోలేదని విమర్శించారు.విద్య వ్యవస్థ ఇంత దారుణంగా ఉన్న మహనీయుల ఫోటోలకు పూలమాలలు వేయడం తప్ప విద్య వ్యవస్థలో మార్పు తేలేదని అన్నారు.అరవై సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేస్తూ.. దుద్దిల్లా కుటుంబం మహాముత్తారం మండలన్ని నలుబై సంవత్సరాలకు పైగా పరిపాలన చేసిన మా విద్య వ్యవస్థ ఎక్కడ ఏసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉందని విమర్శించారు.శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్న మహాముత్తారం మండలంలో బీసీ హాస్టల్ స్వంత భవనం లేకపోవడం సిగ్గు చేటు అన్నారు.రాష్ట్రములో జూనియర్ కళాశాల మరియు మోడల్ స్కూల్ లో బాలికల వసతి గృహం లేని మండలం మాదే కావడం మాదురదృష్టం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటి కైనా మంత్రి చొరవ తీసుకుని విద్య వ్యవస్థ ని ముందుకు తీసుకెళ్లాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ రాజు, డాక్టర్ రఫీ, నవీన్ నాయక్,నదువలి రావు, మహేష్,శేఖర్,లక్ష్మన్,సిల్వ రాజ్,ఉదయ్,వంశీ, , రమేష్,అనిల్ నరేష్,కిరణ్, రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**



**నల్లబెల్లి సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లెంకలపల్లి గ్రామం అనుములపల్లెకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, మంగళవారం కూటమిగా భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.వారిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు.గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.గడచిన 20 నెలల్లోనే నల్లబెల్లి మండలంలో ఒక్క కొత్త రోడ్డు పనులు కూడా ప్రారంభం కాలేదని విచారం వ్యక్తం చేశారు.తన ప్రయత్నాలతో తెచ్చిన రోడ్డు పనులను కూడా ప్రస్తుత ఎమ్మెల్యే రద్దు చేస్తున్నారని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని అన్నారు.రైతులకు బాకీ ఉన్న రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, అసంపూర్తిగా చేసిన రుణమాఫీని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, బానోతు సారంగపాణి. మాజీ ఎంపీపీలు, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్. ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్. క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణప సముద్రం పైడి కాలువకు మరమ్మతులు

**గణపురం (ప్రజాజ్యోతి సెప్టెంబర్02:** మండల కేంద్రంలో ని గణప సముద్రం సరస్సు పైడి కాలువకు మంగళవారం మరమ్మతు పనులను భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ప్రారంభించారు. పైడి కాలువ పూర్తిగా చెత్త చెదారం పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో పనులను చేపట్టారు. కట్టపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు కాలువలోని చెత్తను కూడా కొంతమేర జెసిబి సహాయంతో పక్కకు తరలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, గణపురం సొసైటీ వైస్ చైర్మన్ సిరిగి నేని బాబురావు కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఒరుగంటి కృష్ణ గౌడ్ ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదానం

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్02:**

మండలంలోని నగరంపల్లి లో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తుల సేవే మహా సేవ అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు

**- బొమ్మెర గ్రామంలో జెండా ఆవిష్కరణ**

**- సిపిఎం పార్టీ మండల నాయకులు సోమసత్యం**

**పాలకుర్తి, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):-** సెప్టెంబర్ ఒకటి నుండి 17 వరకు జనగామ జిల్లాలో జరుగుతున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలను మండలంలోని బొమ్మెర గ్రామంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం బొమ్మెర గ్రామంలో పార్టీ సభ్యులు సానుభూతి పరులు హాజరుకాగా పార్టీ జెండాను గుర్రం కుమార్ ఆవిష్కించారు. జనగామ జిల్లాలో 1946 నుండి 1951 వరకు జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఘట్టము ప్రపంచ చరిత్రలోనే పేరు ప్రఖ్యాతి పొందిందని అన్నారు. సామాన్య పేద ప్రజలపై దొరలు భూస్వాములు సాగిస్తున్న ఆగడాలు, అఘాయిత్యాలకు, దాడులకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ , దొడ్డి కొమురయ్య, షేక్ బందగి వంటి ఎందరో పోరాట వీరులు ఎదురొడ్డి పోరాడి అమరులైనారని తెలిపారు. వారి పోరాట ఫలితంగానే నిజాం సంస్థానం ప్రభువుల కబ్జాకోరల నుండి తెలంగాణ స్వాతంత్రం సాధించిందని వివరించారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ కామ్రేడ్ దివంగత గొట్టిపర్తి ఎల్లయ్య సతీమణి మల్లమ్మ ను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గుల కొమురయ్య, ఒగ్గుల లక్ష్మణ్, గొట్టిపర్తి యాకయ్య, బిక్షపతి, సోమక్క, ఎల్లయ్య, మానుపాటి రాజు, శివరాత్రి ఉప్పలయ్య, ఆలకుంట్ల సాయిలు, మాదరాజు అశోక్, శివరాత్రి లచ్చమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో ఇంటింటికి జనసేన

**-అవినీతి లేని సమాజమే లక్ష్యంగా అడుగులు-స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నాహాలు**

**-పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి**

**-పాలకుర్తి బిసి హాస్టల్ లో ఘనంగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**

**-మేడిద ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు దోమ తెరలు పంపిణీ**

**పాలకుర్తి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):-** జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మేడిద ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పాలకుర్తి మండల బిసి బాలుర హాస్టల్ లో పిల్లలకి దోమతెరలు అందించారు. అనంతరం పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి జనసేనానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీని కూడా తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చేలా ఇంటింటికి జనసేన పార్టీ నినాదాలను తీసుకెళ్లేలా కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని కోరారు. అవినీతి లేని సమాజమే లక్ష్యంగా జనసేనాని ముందుకు అడుగులు వేస్తోందని తెలిపారు.పార్టీ బలోపేతానికి సమిష్టిగా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు ఆకుల సైదులు, మాదరాజు అశోక్, బండి ప్రశాంత్, భూక్య బాలునాయక్, కళ్యాణ్,పూజారి సాయికిరణ్, మారోజు సాయి, వడ్లకొండ శ్రావణ్, సోమ సాయి, గుండె మనోజ్, మహేష్ తదుపరిలు పాల్గొన్నారు.



# కాళేశ్వరంపై సీబీఐ విచారణతో దోషులు ఎవరో తెలంగాణ ప్రజలు గమనిస్తారు

**పాలకుర్తి సెప్టెంబర్ 02/ ప్రజా జ్యోతి /** కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ తో అక్రమాలు తెలంగాణ ప్రజలు కు తెలుస్తాయని మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించడం జరిగిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐ విచారణతో దోషులు ఎవరో తెలంగాణ ప్రజలకు తెలుస్తుందని, విచారణ లేకుండా బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ బిజెపి పార్టీలు బిఆర్ఎస్ ఆస్తిత్వం దాడి చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి జలాలను మొత్తంగా ఆంధ్రకు తరలించుకునేందుకు బాబు,మోడీలతో కలిసి రేవంత్ కుట్ర చేస్తున్నారని. విమర్శించారు తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ ప్రభుత్వం కాపాడుతుందని కిషన్ రెడ్డి, బండి సంజయ్ అడగ్గానే సిబిఐ విచారణకు రేవంత్ ఒప్పుకున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులుబానోత్ మహేందర్ నాయక్,కడుదుల కరుణాకర్ రెడ్డి,లకావత్వెంకట్ ,దొంతమళ్ళ గణేష్,కటారి%జ% పాపరావ్,దార శంకరయ్య, బానోత్ సురేష్నాయక్,పోశాల పవన్,గుండెబోయిన శ్రీకాంత్ గుగ్గిళ్ల ఎల్లయ్య,కత్తి సైదులు,వల్మిడి సర్పంచ్ దీండిగల్ వెంకన్న,మాటూరి యాకయ్య,కమ్మగాని వెంకన్న కోలానారాయణ, గాదెపాక శ్రీను,మామిండ్ల శోభన్,నక్క నాగన్న,బెజడి సురేష్,ఇంతలా కృష్ణమూర్తి,పొన్నం యాకయ్య,ఉప్పుల సాయి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఊర కాలువ పూడిక చెత్త తొలగించి ఐబి అధికారులు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్02:** గత కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు గణపురం మండల కేంద్రంలోని గుడివాడ ప్రాంతంలో భారీగా వరద నీరు ఇళ్లల్లోకి చేరుకోవడం జరిగింది ఆ విషయం తెలుసుకున్న బిజెపి బృందం కాలనీలో పర్యటించి సమస్యను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసిన వెంటనే వచ్చి కాలువను సందర్శించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మంగళవారం జెసిబి సహాయంతో కాలువ మరమ్మత్తు పనులను చేపట్టడం జరిగింది ఊర కాలువ మరమత్తులపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది అలాగే మరమ్మత్తులకు సహకరించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు బిజెపి పార్టీ నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కోసం గణపురం మండల రైతులు తిప్పలు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్02:** ఆరుగాలం కష్టపడే రైతుకు అష్ట కష్టాలు తప్పడం లేదు. ఒక వైపు పంటలు సాగు చేయడానికి ప్రకృతి సహకరించక, కావలిసిన ఎరువుల మందులు లభించక నానా ఇబ్బందులు పడుతున్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార కార్యాలయం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఉదయం నుండే మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు కార్యాలయం వద్దకు చేరుకొని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు.యూరియా బస్తాల కోసం రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రైతులకు సరిపడా యూరియా ను సరఫరా చేయాలని కోరుతున్నారు. యూరియా లోడు రావడంతో బారులు తీరిన రైతులు ఎక్కువమంది రావడంతో ఒక రైతుకు ఒక యూరియా బస్తా వచ్చిన సరే అని లైన్ లో నిల్చున్న రైతులు.

# భారీ వర్షాలకు కూలిపోయిన గుడిసె

## ప్రాణాలతో బయటపడిన వృద్ధురాలు

**నల్లబెల్లి సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామంలో ప్రమాదం సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామంలో ఒక గుడిసె కూలిపోయింది. ఆ గుడిసెలో నివసిస్తున్న వృద్ధురాలు గుగులోతు వీరమ్మ ప్రాణాలతో బయటపడటానికి తీవ్రంగా కొట్టుమిట్టాడింది. మంగళవారం ఉదయం గ్రామస్తులు గుడిసె కూలిపోవడాన్ని గమనించి ఆమెను బయటకు తీసుకువచ్చారు. ఈ ఘటనపై స్పందించిన బిజెపి మండల పార్టీ



ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యాదగిరి, అధికారులు వెంటనే స్పందించి వీరమ్మకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర విశ్వకర్మ యోజన పథకంలో మహిళలకు ఆర్థిక చేయూత

**గణపురం ప్రజాజ్యోతిసెప్టెంబర్02:** కేంద్ర ప్రభుత్వం ద్వారా పీఎం విశ్వకర్మ యోజన పథకం క్రింద గణపురం మండలం రవినగర్ గ్రామానికి చెందిన మహిళలు పోతారపు లక్ష్మి, పల్లెవేణి సంధ్యలకు మంగళవారం పూలు అల్లుకునే రూ 15 వేల విలువైన కిట్టును ఉచితంగా పోస్ట్ ఆఫీస్ ద్వారా అందజేశారు. ఈ పథకం ద్వారా వారం రోజులు శిక్షణకు గాను రూ. 4 వేల నగదు ను అందజేశారు. ఆర్థిక



అభివృద్ధి కి తోడ్పాటు పొందడానికి బ్యాంకు ద్వారా 5 పైసలా వడ్డీకి ఒక లక్ష లోన్ ను అందించారు.

లబ్ధి పొందిన మహిళలు మా కుటుంబాల ఆర్థిక తోడ్పాటు కు సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీ కి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా సహకరించిన బిజెపిరాష్ట్ర అధికార ప్రతినిధిచందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా

## -బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా.రాస్తారోకో

**నల్లబెల్లి సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి ):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం నల్లబెల్లి మండలంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది.నల్లబెల్లి శివారు జాతీయ రహదారి %చీ౧%-365 హైవేపై నిర్వహించిన రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి, మాజీ ఎం.పి.పి కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటి లింగా చారి, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ బాధ్యులు మామిళ్ళ మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ చైర్మన్ నాన్నబోయిన రాజారామ్ యాదవ్. మండలంలోని అన్ని



గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ యువజన నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు గ్రామ స్థాయి పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేశారు.

# పాము కాటుకు గురైన వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చెన్నారావుపేట సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** చెన్నరావు పేట మండల కేంద్రానికి చెందిన మండల మల్లయ్య ఇటీవల పాము కాటు కి గురై చికిత్స తీసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మల్లయ్య నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మండల అధికార ప్రతినిధి కంది క్రిష్ణ చైతన్య రెడ్డి,మండల నాయకులు తూటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య మాజీ జెడ్పీ కో ఆప్షన్ ఎండీ రఫీ మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్ నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి సాధు నరసింగరావు, మనోజ్ ,మూడు రమేష్



మదసి కుమార స్వామి కందకట్ల సాంబయ్య గొడిశల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు చేస్తుంది

## - బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు

## - మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం

**చెన్నారావుపేట సెప్టెంబర్ 2( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్లో కేసీఆర్ పై కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదు. కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే బడేభాయ చోటే భాయ్ లు కలిసి కేసీఆర్ ను తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారు తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసిఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదు కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుంది తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి.తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లలేదు.జై తెలంగాణ అని కూడా నినాదం చేయని రేవంత్ రెడ్డి ప్రజలంతా గమనిస్తున్నారు.. రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు తస్మాత్ జాగ్రత్త ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసిన ఎదురుకునేందుకు సిద్ధంగా ఉందని



అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ,సొసైటీ చైర్మన్లు,మండల అధికార ప్రతినిది, మండల ఉపాధ్యక్షులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,సొసైటీ డైరెక్టర్లు,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల ప్రచార కార్యదర్శిలు,కార్యదర్శులు,మండల యూత్ ప్రెసిడెంట్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్లు, కమిటీ నాయకులు,మండల నాయకులు, నాయకులు,ముఖ్య కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. తదితరులు పాల్గొన్నారు.

## ములుకనూరు సహకార సంఘాన్ని సందర్శించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రజాప్రతినిధులు అధికారులు

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి):**
మండలం లోని ముల్కనూర్ గ్రామంలో సహకార సంఘాన్ని తెలంగాణ రూరల్ డెవలఫ్ మెంట్ సంస్థ ఆద్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల శిక్షణలో భాగంగా మంగళవారం సందర్శించడం జరిగినది. సందర్శకులకు సహకార సంఘం జనరల్ మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి సంఘ కార్యకలాపాల గ, సభ్యులకు అందించే అంశాలను వివరించారు. కార్యక్రమంలో సంఘ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్, అనిల్ కుమార్, హెడ్ సెంటర్ ఫర్ డీ సెంట్రలైజ్ డ్ ప్లానింగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, ఎంపిడివో వీరేశం, సిడీపీఓ స్వరూప రాణి, ముల్కనూరు పంచాయతీ



కార్యదర్శి పూర్ణచందర్, సంగం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలు కొనసాగించాలి

**పరకాల, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):**
స్వేచ్ఛా స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో తెలంగాణా సాయుధ పోరాటానికి ప్రత్యేక గుర్తింపు ఉందని నాన్ పొలిటికల్ జేఏ సి అధ్యక్షులు డా సిరికొండ శ్రీనివాస చారి అన్నారు. అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పలు ఉద్యమ సంఘాలు రచయితల సంఘాలు అమరవీరులకు పూల మాలలతో నివాళు లు అర్పించారు. అనంతరం శ్రీనివాస చారి, రేపాల నర్సింహ రాములు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరకాలలో జరిగిన పోరాటం చరిత్ర పుటల్లో స్థానం సంపాదించుకుందని మరో జలియన్ వాలా బాగ్ పోరాటం గా చరిత్ర పుటల్లోనూ పరకాల పేరు తెచ్చుకుందని అన్నారు.



స్వాతంత్ర్యాన్ని కాంక్షించి అమరులైన యోధుల పోరాటానికి సాక్ష్యం అమరధామం అని మరో జలియన్‌వాలాబాగ్ ఘటనగా చరిత్రలో నిలిచిపోయిన పరకాల ఊచకోత ఘటన సరిగ్గా 78 ఏళ్ల క్రితం జరిగుందని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అమరవీరుల ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని పాఠ్య పుస్తకాల్లో అమరధామం చరిత్రని పొందు పరచాలని అమరధామంని మరింతగా అభివృద్ధి చేయాలని నేటి తరం విద్యార్థులు అమరధామం గూర్చి తెలుసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్రఅధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, ఎడ్ల సుధాకర్, బూచి ప్రభాకర్ రెడ్డి, రేగూరి రాఘవ రెడ్డి, మాడుగుల పాపి రెడ్డి, జగతి పాల్గొన్నారు.

## పిట్టవాడలో ఘనంగా మహా అన్నదానం

**పరకాల, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పరకాల పట్టణంలోని 12వ వార్డులో పిట్ట వాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు .మహా అన్నదాన కార్యక్రమాన్ని పరకాల ఎస్సై విఠల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అన్నదానం దాతలు పిట్ట రవి ఇందిర దంపతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై విఠల్ ను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్ట రవి, పిట్ట రఘు, పిట్ట దేవేందర్, పిట్ట కిషోర్, పిట్ట రమణ సునీల్, రాజు, వీరన్న వార్డు



ప్రజలు , మహిళలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం స్థాపనకు 20 గుంటల భూమి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ మరియు జిల్లా సంక్షేమ అధికారి సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం స్థాపనకు కాజిపేట్ మండలం సోమిడి గ్రామంలో 20 గుంటల భూమిని కేటాయించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ భూమిని కేటాయించరు.

ఈ భూమిని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, కాజీపేట తహసీల్దార్ బావ్ సింగ్, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, డిసిపివో ఎస్. ప్రవీణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు.


ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఎంతో అవసరమైన వృద్ధాశ్రమం త్వరలోనే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నెలకొల్పబడుతుందని తెలిపారు.

## చైతన్య యూత్ వారి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామపంచాయతీ ఎదురుగా సిద్ధి వినాయక మండపం వద్ద మంగళవారం రోజు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్య యూత్ అధ్యక్షుడు మురహరి రఘు సభ్యులు ఊరుగొండ కుమారస్వామి లింగస్వామి బండి హరీష్ ఖర్దురి రఘు దయ్యాల రాజు బండి దిలీప్ ఊరుగొండ రాజ్ కుమార్ రమేష్ సాయి ఊరుగొండ రాజు సంపత్ షేక్ ఇమామ్ నాగార్జున్ మహిళ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**
భీమదేవరపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరేశం తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి సంబంధించిన ఓటర్ల తుది జాబితా, అలాగే రాబోయే ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రజల కోసం అందుబాటులో ఉంచామని తెలిపారు. ఓటర్లు తమ పేర్లు సరిగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని అధికారులు స్పష్టం చేశారు.

## ఘనంగావైఎస్ వర్ధంతి వేడుకలు



**భీమదేవరపల్లి, సెప్టెంబరు 2,(ప్రజా జ్యోతి) :**
దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకను భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముల్కనూర్ లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ పాల్గొని వైఎస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన అపారమైన సేవలను స్మరించుకుంటూ ఘనమైన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చిట్టెంపెల్లి ఐలయ్య, నాయకులు కొలుగురి రాజు, అదరి రవీందర్, మీస మహేష్, ఎదులాపురం తిరుపతి, శంకర్, గుడికందుల రాజు, గజ్జెల సురేష్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కు ఘన నివాళులు



**శాయంపేట సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి :** మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు మారపెల్లి కట్టయ్య ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకోసం ప్రవేశ పెట్టిన పథకాలను గుర్తు చేసుకుని, పథకాల రూపంలో ఎప్పటికీ సజీవంగా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల రవిపాల్, నాగులగాని వీరన్న, రంగారెడ్డి, నర్సింహ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజలలో సుజాత తిరుపతి రెడ్డి

**పరకాల, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):**పరకాల పట్టణంలోని 15వ వార్డులో వినాయక నవరాత్రుల సందడి కొనసాగుతోంది. మంగళవారం వార్డ్ కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి హిందూ వాహిని సీపీఐ గల్లి, రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గజానన మండపాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



అనంతరం రజకవాడలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో కూడా భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డు ప్రజలు ఆరోగ్య సౌఖ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో వార్డు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## అలియాబాద్‌లో హోమం అన్నదానం





**పరకాల, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):**పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో శాతరాశి సనత్ కుమార్ పటేల్ పర్యవేక్షణలో బొడ్రాయి గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక హోమాన్ని వేద పండితులు రాఘవేంద్ర శర్మ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హోమంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అందరికీ అన్నప్రసాదం అందించారు. గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా సకుటుంబంగా పాల్గొని, కలిసికట్టుగా నిర్వహించడం తమ సంప్రదాయంగా కొనసాగుతున్నదని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి శ్రీరాములు, శ్రీనివాసరావు, మురళి, కటకం సంజీవరావు, కమటం రంగారావు, జంగిలి నర్సింగారావు, అంబరగొండ రాజేష్, శివ చరణ్, పవన్, అఖిల్, అజయ్, రుత్విక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత వెనుక బిజెపి బి ఆర్ ఎస్ కుట్ర-

### మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణలో మరికొద్ది రోజులలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరువవుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తరుణంలో, ప్రతిపక్ష పార్టీలు దానిని అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుండగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బలహీనపడిన బీఆర్ఎస్ పార్టీ కలిసికట్టుగా రైతులకు కావాల్సిన ఎరువులు కావలసిన సమయానికి అందకుండా ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు.రైతుల కష్టాన్ని లెక్కచేయకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ బీఆర్ఎస్ చేతులు కలిపి కుట్ర చేస్తున్నారు. రైతు కుటుంబాల ఆవేదనను ఎన్నికల బరిలో ఆయుధంగా మార్చుకోవాలని తలపెట్టారు. ఇది ప్రజాస్వామ్య విరోధ చర్య అని గూడెల్లి నవీన్ కుమార్ మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు అండగా నిలిచి, సమయానికి విత్తనాలు, ఎరువులు నీటి వనరులు అందేలా కృషి చేస్తోందని గుర్తు చేశారు. రైతు కష్టాలు చూసి లాభపడాలనే ప్రయత్నం బీజేపీ,బీఆర్ఎస్ చేస్తున్న నేరం. ఈ కుట్రను రైతులు, ప్రజలు తప్పక గమనించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరికి తగిన బుద్ధి చెబుతారు అని తెలిపారు.రైతుల సమస్యలతో ఆటలాడే వారిని చరిత్ర ఎప్పుడూ క్షమించదు అని అన్నారు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులు రైతుల పక్షాన నిలబడి నిజం బయటపెడతారు అని ఎరువుల కొరతను కుట్రగా మార్చిన ఈ రెండు పార్టీల ముసుగును చించేసి ప్రజల ముందుకు తీసుకెళ్తాం అని పేర్కొన్నారు.


# ఇడుపులపాయలో వైయస్సార్ కు మల్లేశం గౌడ్ నివాళి



**పరకాల, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు తీసుకువచ్చారని, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. కులమత భేదాలు లేకుండా అందరికీ సమాన న్యాయం చేసిన మహానేతగా వైఎస్సార్ చిరస్మరణీయుడని అన్నారు.

# సంక్షేమానికి మారు పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** సంక్షేమానికి మారు పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి పేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలు తెలుసుకొని పథకాలు తీసుకొచ్చిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. నిరుపేదల ఆరాధ్య నేత వైఎస్ అని తెలిపారు. ఫీజు రియంబర్స్ మెంట్ తీసుకొచ్చి నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాడన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ రమేష్, పరికిరాల వాసు, మండల ప్రధాన కార్యదర్శి వెల్దే వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోల రమేష్,గుండెబోయిన శ్యామ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, డైరెక్టర్ కాడబోయిన రమేష్ యాదవ్, కార్యదర్శులు మంతుర్తి రవి, తాళ్ల కిరణ్, వడ్డేపల్లి ప్రసాద్, చిమ్మని దేవరాజ్, ఉపాధ్యక్షులు పాయిరాల సుగ్రీవు, మాజీ వార్డ్ నెంబర్ కాడబోయిన రవి యాదవ్, నాగెల్లి ఆంధ్రయ్య, దుగ్యాల సమ్మయ్య, పొగాకుల కొమురయ్య పొగాకుల రాజు గౌడ్ పార్వ మల్లేశం, జన్ను కోటి, మానగాని తిరుపతి, దులుక దువ్వ రాజయ్య రాజయ్య, మార్త కేదారి, కుక్కల రఘుపతి పాల్గొన్నారు.

# చల్లా పరామర్శలు





**పరకాల, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి):** నడికూడ మండలం వరికోలు, నార్లపూర్, చర్లపల్లి గ్రామాలలో ఇటీవల మృతిచెందిన గుండెకారి జమున, దొగ్గెల శ్రావణ్ కుమార్(లెనిన్), దొగ్గెల కొమురయ్య, ఒరుగంటి లచ్చమ్మ, బయ్య తిరుపతి, చెక్క శంకరయ్య, చెక్క రాజమ్మ, దైనంపల్లి మల్లయ్య, ఈర్ల పెద్దులు, చేపూరి కొమురయ్య, కొత్తపల్లి కరుణ, నందికొండ కౌసల్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతులచిత్రపటాలకుపూలమాలవేసినివాళు లర్పించారు.అనంతరంవారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల దుఃఖసుఖాల్లో తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.